ప్రజాశక్తి

మంగళవారం 13 మే 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పొగాకును
కంపెనీలు కొనుగోలు చేయాలి

- రైతుల ఆందోళనను తొలగించాలి
- పొగాకు బోర్డు అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కంపెనీలు పొగాకు పంటను కొనుగోలు చేసి.. రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ తెలిపారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకునే బాధ్యత కంపెనీలు తీసుకోవాలన్నారు. పొగాకు కొనుగోళ్లు జరుగుతున్న తీరు, ధరలపై సోమవారం మంత్రి గొట్టిపాటి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజ నేయస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీని వాసులురెడ్డి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పొగాకు బోర్డ్ చైర్మన్ యశ్వంత్‌కుమార్, ఎగ్జి క్యుటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ, జెసి ఆర్.గోపాలకృష్ణ జిల్లాలోని ప్రజాప్రతినిధుల సమక్షంలో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ అన్ని గ్రేడ్‌ల పొగాకును కొనుగోలు చేయాలని, ఇకపై పొగాకు కొను గోలు జరుగుతున్న తీరును వేలం కేంద్రాలను సందర్శించి ప్రజాప్రతినిధులు, బోర్డు అధికారులు పరిశీలిస్తారన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ పొగాకు హై గ్రేడ్ తో పాటు మీడియం, లోగ్రేడ్‌ను కూడా కొనుగోలు చేయాలని చెప్పారు. సెస్ ప్రతిపాదన వద్దని, ప్రస్తుత పరిస్థితులలో మార్క్ ఫెడ్ జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి లేదని పొగాకు బోర్డే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వెల్లంపల్లితోపాటు ఒంగోలు 1,2 కేంద్రాలలో నో బీడ్స్ ▶ 3లో

డిఆర్‌సి సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- తాగునీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు
- జల జీవన్ మిషన్ రాష్ట్రానికి వరం
- ఉపాధి హామీ పనులు పటిష్టంగా అమలు
- ప్రకాశం సమగ్రాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి
- డిఆర్‌సిలో ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన పేద వర్గాల ప్రజలకు సమ గ్రంగా అందించడంతో పాటు ప్రకాశం జిల్లా సమగ్రాభివద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమగ్రమైన ప్రణాళికలతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పిం చిన వీర జవాన్‌లకు నివాళులు అర్పిస్తూ మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డ్రింకింగ్ వాటర్, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన, పిజిఆర్ఎస్ వంటి అం శాలపై క్షుణ్ణంగా సమీక్షించి ఆయా కార్యక్రమాల అమలులో నెలకొని వున్న సమస్యల పరిష్కారానికి ఇన్‌ఛార్జి మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాల అమలులో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలపై పూర్తిగా అవగాహన కల్పించుకొని కూలంకషంగా చర్చించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. తొలుత ఉపాధి హామీ ▶ 3లో

పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు
కొత్త జీవో తేవాలి

- బదిలీలు ప్రమోషన్లు పారదర్శకంగా చేపట్టాలి
- 1:20 చొప్పున ఉపాధ్యాయులను నియమించాలి
- కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు కొత్త జీవో తేవాలని దాని ప్రకారం బదిలీలు,, పదోన్నతులు చేపట్టాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. సోమ వారం నాడు ప్రకాశం భవన్ వద్ద యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు పాఠశాలల పునర్ వ్యవ స్థీకరణ, బదిలీలు మరియు ఉపా ధ్యాయ ప్రమోషన్ సంబంధించిన సమస్యల పరిష్కారానికి ధర్నా చేప ట్టారు. సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవో నెంబర్ 117ను రద్దు చేసి.. దాని స్థానంలో కొత్త జీవో విడుదలచేయాలని డిమాండ్ చేశారు. కొత్త జీవో ఆధారంగా మాత్రమే బది లీలు, ప్రమోషన్లు ▶ 2లో

ధర్నాలో మాట్లాడుతున్న కొమ్మోజు శ్రీనివాసరావు

చైర్మన్ పదవి కోసం
వైసిపి కౌన్సిలర్ల పావులు

- చీరాల టీడీపీని వేదికగా చేసుకున్న ప్రజాప్రతినిధులు..
- ఎమ్మెల్యేకే పరీక్షగా మారిన 'చైర్మన్‌పై అవిశ్వాసం'.!
- వ్యూహరచనల్లో నేతలు

ఎమ్మెల్యే కొండయ్యతో సమావేశమైన కౌన్సిలర్లు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల మున్సిపల్ చైర్మన్ పదవి కోసం టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు పావులు కదుపుతున్నారు. గతంలో నుంచి కొందరు కౌన్సిలర్ల మధ్య ఉన్న పగలు, ప్రతీకారాలకు టిడిపిని వేదిక చేసుకున్నారు. ఒకప్పటి వైసిపి కౌన్సిలర్ల బలాబలాల నిరూపణకు చీరాల టీడీపీ వేదికయింది. ప్రస్తుతం జరుగుతున్న చీరాల పురపాలక రాజకీయ పరిణామాలు ఎమ్మెల్యే కొండయ్యకే పరీక్షగా మారాయి.

వారంతా ఒకప్పుడు వైసిపికి చెందిన కౌన్సిలర్లే.. ముందు వెనుకగా టీడీపీలో చేరారు. ఒకరిద్దరు అసెంబ్లీ ఎన్నికల ముందు టిడిపిలో చేరగా అత్యధిక కౌన్సిలర్లు ఎన్ని కల తరువాత అధికారపార్టీ టిడిపిలో చేరారు. నాలుగేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవి ఆశించి భంగపడిన వారు టిడిపిలో చేరినప్పటి నుంచి చైర్మన్ జంజనం శ్రీనివాసరావును దింపాలని స్థానిక శాసన సభ్యులు ఎం.మాలకొండయ్యను కోరుతూ ▶ 3లో

శ్రీరస్తు! శుభమస్తు!! అవిఘ్నమస్తు!!!

శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానము

చిన్న గొల్లపల్లి గ్రామం, హనుమంతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా

కళ్యాణ మహోత్సవ మరియు బ్రహ్మోత్సవం ఆహ్వానం

చిన్న గొల్లపల్లి గ్రామంలో వేంచేసియున్న
శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాలకు
ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న
కనిగిరి శాసనసభ్యులు డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి
విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం... సుస్వాగతం...!
నేత్ర పర్వంగా సాగనున్న ఈ వేడుకలలో భక్తులందరూ విరివిగా పాల్గొని
స్వామివారి కృపకు పాత్రులు కాగలరు...

కూనపులి వెంకటేశ్వర్లు శర్మ
పర్యవేక్షక అర్చకులు

యాజ్ఞికులు మరియు అలంకారము :
కూనపులి శివరామచంద్ర శర్మ,
వంశీ కృష్ణాచార్యులు

ఇట్లు
గిరిరాజు నరసింహ బాబు
కార్యనిర్వహణాధికారి

కొత్త జీవో తేవాలి..

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాలని అన్నారు. కాగా అన్ని ప్రాథమిక పాఠశాలలో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు మాట్లాడుతూ బదిలీలకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని బదిలీల జీవోను తక్షణం విడుదల చేసి సీనియార్టీ లిస్టును పారదర్శకంగా ప్రకటించాలన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాకు సంబంధించిన సమస్యలు పరిష్కరించిన తర్వాతే ప్రమోషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి,జిల్లా సహాధ్యక్షులు ఐవి రామిరెడ్డి, సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, టి.రమణారెడ్డి, పి.బాలవెంకటేశ్వర్లు, పిల్లిబోయిన వెంకటేశ్వర్లు, బాబుల్ నాయక్, టి రాజశేఖర్, మీనిగ శ్రీను, మాలపాటి సత్యనారాయణరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం.రాము, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వివోఏల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం వివోఏ సంఘం ఆధ్వర్యంలో మండల ఏపిఎం రజనీకుమారికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా వివోఏ సంఘం మండల అధ్యక్షులు రాణి మాట్లాడుతూ వెలుగు వివోఏల కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని, వివోలతోపాటు ఇతర స్కీమ్ వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని, ప్రమోషన్స్ హెచ్ఆర్ పాలసీ చట్టబద్ధమైన సౌకర్యాలు సాధనకై కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ జరుగుతున్న సమ్మెకు విఓఎల్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు కోసం, జీవో నెంబర్ ఒకటి రద్దు కోసం, ఉద్యోగ భద్రత కోసం, పోరాటాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వమే స్మార్ట్ ఫోన్ సిమ్ ప్రతినెల రీఛార్జి ఏర్పాటు చేయాలని ఆన్లైన్ సేవలు నిర్వహణ కొరకు జీతంలో డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుందని, చాలీచాలని వేతనాలతో వివోఏలు ఇబ్బంది పడుతుంటే సేవల పేరుతోటి అదనపు భారం మోయడం సరైన పద్ధతి కాదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెలుగు కార్యాలయం ఆవరణలో నీటి సౌకర్యం లేక మహిళా ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యమాలకు సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధమ్మ, బ్యూలా, కుమారి మెట్టిల్ డా మనీషా, వెంకట రత్నం, రాణి, కాసింబి, తిరుపాలు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-దర్శి

ఎపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు తాలూకా, జిల్లా స్థాయిలో ధర్నాలు విజయవంతం అయ్యాయని, ప్రభుత్వ పాఠశాల సంరక్షణ కోసం, ప్రభుత్వ పాఠశాల విభజనలో అసంబద్ధత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈనెల 14వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ అలంకార్ థియేటర్ వద్ద ధర్నా జరుగుతుందని, జిల్లాలోని ఏపిటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్ధన్‌రెడ్డి సోమవారం కోరారు. ప్రాథమిక పాఠశాలను మూడు రకాల పాఠశాలగా విభజించవద్దని, అన్ని ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధానోపాధ్యాయిని పోస్టు, పిడి పోస్టును మంజూరు చేయాలని, ఉన్నత పాఠశాలలో అదనపు సెక్షన్‌కు రోలు 54 నుంచి 45కు కుదించాలని, ప్రాథమికోన్నత పాఠశాలలన్నిటిని కొనసాగించాలని కోరారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 125/2024 in O.S 308/2020

చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి ...డిహెచ్ఆర్

యెదరి

కత్తి ప్రసాదు .. జెడిఆర్

టు,

జెడిఆర్ చిరునామా

కత్తి ప్రసాదు (ఎక్స్ ఆర్మీ) తండ్రి జాకోబు,
ఏబీఎం పాలెం, గిద్దలూరు టౌన్ మరియు
మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో పిటిషన్ పరిహారం కొరకు డిహెచ్ఆర్ మీపై పిటిషన్ దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 15-05-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 15-05-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 15-05-2025 **ఇట్లు**

కాకునూరి హిమశేఖరరెడ్డి,
డిహెచ్ఆర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 124/2024 in O.S 394/2020

చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి .. డిహెచ్ఆర్

యెదరి

కత్తి ప్రసాదు .. జెడిఆర్

టు,

జెడిఆర్ చిరునామా

కత్తి ప్రసాదు (ఎక్స్ ఆర్మీ) తండ్రి జాకోబు,
ఏబీఎం పాలెం, గిద్దలూరు టౌన్ మరియు
మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో పిటిషన్ పరిహారం కొరకు డిహెచ్ఆర్ మీపై పిటిషన్ దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 15-05-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 15-05-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 15-05-2025

ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
డిహెచ్ఆర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 8/2024 OS. No. 5/2017

గడ్డం విమలమ్మ ...DHR

VS

దామచర్ల నరసింహరావు (డైడ్) మరియు
ఇంకొందరు. ...JDR's

To.

(3వ JDR)
దామచర్ల గోపీనాథ్, S/o. లేట్ నరసింహరావు,
R/o. తూర్పునాయుడుపాలెం గ్రామం,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా,

(4వ JDR)
చెన్నారెడ్డి శ్రీలత, W/o. చెన్నారెడ్డి రాజా,
తండ్రి లేట్ నరసింహరావు,
R/o. తూర్పునాయుడుపాలెం గ్రామం,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు EPలో మీరు 3వ మరియు 4వ JDR's అయిఉన్నారు. మీకు నోటీసులు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసులు పంపినా నోటీసులు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 25-06-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా మీ యొక్క అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన EP మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు **ఇట్లు**
తేది 26-04-2025. **పంగులూరి గోవిందయ్య,**
అడ్వకేట్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D.P 6/2024 IN O.S. 375/2015

పందిటి బాల నాగమ్మ వగైరాలు
...పిటిషనర్లు / వాదులు

వర్సస్

పందిటి బాబు వగైరాలు
..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R1) పందిటి బాబు తండ్రి లేట్ ఇస్సాక్,
కూలి, వయస్సు 68 సంవత్సరాలు
R3) పందిటి మధుసూదన్ రావు
తండ్రి లేట్ ఇస్సాక్, కూలి,
వయస్సు 58 సంవత్సరాలు
పై రెస్పాండెట్స్ అందరూ హిందూ - మాదిగ,
7వ వార్డు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్లు / వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:15-05-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No:2025/2024
I. A. No:2026/2024
I. A. No:2027/2024
IN
O. S. No: 271/2015

Between :

రామిశెట్టి హిమ దుర్గాప్రసాద్ ...పిటీషనర్/వాది

Vs

రామిశెట్టి మస్తానయ్య మరియు 14 మంది.
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To:

1. తిరుమలశెట్టి శివ పార్వతి D/o లేటు రవి
(13 వ రెస్పాండెంట్)
2. తిరుమలశెట్టి శ్రీవల్లి D/o లేటు రవి
(14 వ రెస్పాండెంట్)

రెస్పాండెంట్లు 13 to 14 R/o పాండురంగ స్వామి గుడి వద్ద, పడమర బజార్, బలరాం కాలనీ,
మార్టూరు గ్రామం మరియు పోస్టు,
మార్టూరు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి డిఎంసి.

పై నంబరు దావాను వాది దావా పరిహారమును పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 9వ ప్రతివాదిగా చూపబడిన తిరుమల శెట్టి రవి దా వా పెండింగులో ఉండగా చనిపోయినందున అతని కుమార్తెలు వారసులైన మిమ్ములను I.A.No. 2027/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం చనిపోయిన 9 వ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈ నెంబరు పిటిషనులో 13,14 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు అటులనే I. A. No. 2026/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి. పి. సి ప్రకారం చనిపోయిన 9 వ ప్రతివాదికి వారసులను ఈ దావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఏబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్-ఎసై డ్ చేయమని కోరుతూ వాది దాఖలు చేసిన ఈ పిటిషన్ లో 13,14 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు మరియు I.A.No 2025/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఏబెట్-మెంట్ ఆర్డర్ ను సెట్- ఎసైడ్ చేయమనుకోరుచూ దాఖలు చేయవలసిన పిటిషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ నెంబరు పిటీషను లోను 13,14 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 14.5.2025 వ తేది ఉదయం 10.30 ని:లకు వాయిదా వేసియున్నందున పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గా నీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలయును. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని. ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి **ఇట్లు**
తేది:12.5.2025 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్ అద్దంకి బాపట్ల జిల్లా
సెల్ నెం: 99487 788290

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీమతి బచ్చు శైలజ, భర్త: బచ్చు సతీష్ కృష్ణ, ఫ్లాట్ నెం.302, అభిరామ్ ఎన్‌క్లేవ్, రిక్షాల బజార్, ఇస్లాంపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. **2. శ్రీ బచ్చు సతీష్ కృష్ణ,** తండ్రి: శరబేశ్వరరావు, ఫ్లాట్ నెం.302, అభిరామ్ ఎన్‌క్లేవ్, రిక్షాల బజార్, ఇస్లాంపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి బచ్చు శైలజ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.26-05-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.07-12-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.26-05-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామ పంచాయితీ, సర్వే.నెం.83/9, (పాత డోర్.నెం.6-4) సింధు రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో మొదటి అంతస్తులో 1511 చ.అ.ల విస్తీర్ణం (1209 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 302 చ.అ.ల కామన్ ఏరియా) మరియు 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా, 3083.00 చ.గ.ల విస్తీర్ణంలో 54.52 చ.గ.ల అవిభక్త మరియు పేర్కొనబడని ఏరియాలో అన్ని ఉపకరణాలు మరియు సౌకర్యాలు గల ఫ్లాట్ బేరింగ్ నెం.ఎఫ్.11 శ్రీమతి బచ్చు శైలజ, భర్త: బచ్చు సతీష్ కృష్ణకు చెందినది. మొత్తం స్థలం హద్దులు: **తూర్పు:** మేకల హనుమంతరావు గారి ఆస్తి, **పడమర:** మేకల శ్రీనివాసరావు గారి ఆస్తి, **ఉత్తరం:** శేషంశెట్టి సుబ్బారావు గారి మిగిలిన ఆస్తి, **దక్షిణం:** పొలిమేర డొంక, నివాస ఫ్లాట్ హద్దులు: **తూర్పు:** సాధారణ కారిడార్, **దక్షిణం:** శూన్యాకాశము, **ఉత్తరం:** సైడ్ సెట్‌బ్యాక్, **పడమర:** శూన్యాకాశము.

తేది: 09.05.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ బచ్చు సతీష్ కృష్ణ, తండ్రి: శరబేశ్వరరావు, ఫ్లాట్ నెం.302, అభిరామ్ ఎన్‌క్లేవ్, రిక్షాల బజార్, ఇస్లాంపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. **2. శ్రీమతి బచ్చు శైలజ,** భర్త: బచ్చు సతీష్ కృష్ణ, ఫ్లాట్ నెం.302, అభిరామ్ ఎన్‌క్లేవ్, రిక్షాల బజార్, ఇస్లాంపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ బచ్చు సతీష్ కృష్ణ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.26-05-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.07-12-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.26-05-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామ పంచాయితీ, సర్వే.నెం.83/9, (పాత డోర్.నెం.6-4) సింధు రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో మూడవ అంతస్తులో 1320 చ.అ.ల బిల్డప్ ఏరియాతో కలుపుకొని , కామన్ ఏరియాతో, ప్లింత్ ఏరియా మరియు 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా, 3083.00 చ.గ.ల విస్తీర్ణంలో 54.52 చ.గ.ల అవిభక్త మరియు పేర్కొనబడని ఏరియాలో అన్ని ఉపకరణాలు మరియు సౌకర్యాలు గల ఫ్లాట్ బేరింగ్ నెం.311 శ్రీ బచ్చు సతీష్ కృష్ణ, తండ్రి: శరబేశ్వరరావుకు చెందినది. మొత్తం స్థలం హద్దులు: **తూర్పు:** మేకల హనుమంతరావు గారి ఆస్తి, **పడమర:** మేకల హనుమంతరావు గారి ఆస్తి, **ఉత్తరం:** శేషంశెట్టి సుబ్బారావు గారి మిగిలిన ఆస్తి, **దక్షిణం:** పొలిమేర డొంక, నివాస ఫ్లాట్ హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** సైడ్ సెట్‌బ్యాక్, **ఉత్తరం:** శూన్యాకాశము, **పడమర:** కామన్ కారిడార్.

తేది: 09.05.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా అమలు జరుగుతున్న పనుల పురోగతిపై చర్చించామని, ఉపాధి లేని పేద వర్గాల ప్రజలకు ఈ పథకం ద్వారా ఖచ్చితంగా ఉపాధి కల్పించాలని, పనులు సత్వరం పుర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడరాదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, అందుకనుగుణంగా వేసవిలో సురక్షిత తాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 17 మండలాల్లో కరువు ఉందని అధికారులు నివేదికలు ఇచ్చారని, ఆ ప్రాంతాలతో పాటు జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి సమగ్రమైన ప్రణాళికతో జిల్లా యంత్రాంగం మంత్రి డిబివి స్వామి నాయకత్వంతో ముందుకు సాగాలని ఆదేశించారు. జల జీవన్ మిషన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన ఒక వరమని, గడిచిన 5 సంవత్సరాల కాలంలో ఈ కార్యక్రమంలో పనులు చేపట్టలేదన్నారు. జల జీవన్ మిషన్ కార్యక్రమం ఈ సంవత్సరం ముగింపు దశకు వచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని జల్‌జీవన్ మిషన్ పథకాన్ని రాష్ట్రంలో మరో రెండేళ్లు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి దష్టికి తీసుకెళ్లడంతో ఈ పథకాన్ని రాష్ట్రంలో 2028 వరకు పొడిగించేందుకు పిఎం హామీ ఇచ్చారన్నారు. కరువు పీడిత ప్రాంతంగా ఉన్న ప్రకాశం జిల్లాలో తాగు నీటి పథకాలను మరింత వేగవంతం చేయడానికి కషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో నెలకొన్న పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు పొగాకు బోర్డు అధికారులతో, రైతులతో మాట్లాడామన్నారు. రైతులకు అండగా ఉంటూ వారి ఆర్థికాభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దర్శి, యర్రగొండపాలెం ఇన్‌చార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, ఎపి స్టేట్ అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎపి మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయకుమార్, జెసి ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యు అధికారి బి.చినఓబులేసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొగాకును కంపెనీలు కొనుగోలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కువగా ఉన్నాయన్నారు. హై గ్రేడ్ తో పాటు లోగ్రేడ్ పొగాకును కూడా కంపెనీలు కొనుగోలు చేయాలని కోరారు. పొగాకు బోర్డ్ చైర్మన్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ నెలాఖరుకు మార్కెట్ పుంజుకునే అవకాశం ఉందని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. చివరి ఆకుతో సహా కొనుగోలు చేస్తామని తెలిపారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో ఇప్పటి వరకు 35 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే కాలానికి కిలో ధర సగటున రూ.231 ఉండగా ప్రస్తుతం రూ.262 ఉందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయకపోవడంతో రైతులు పలుమార్లు కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారని, దీంతో రవాణా ఖర్చులతో పాటు కొంత పొగాకును కూడా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ మార్క్ ఫెడ్ జోక్యం చేసుకుంటే బాగుంటుందన్నారు. పలువురు పొగాకు రైతులు మాట్లాడుతూ గత ఏడాది క్రమంగా ధరలు పెరిగాయని, ప్రస్తుతం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొందన్నారు. పొగాకు కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ మరో 20 రోజుల్లో అంతర్జాతీయంగా తమకు ఆర్డర్లు వస్తా యన్నారు. ఇప్పటికీ తమ ఇండెంట్ల మేరకు కొనుగోలు చేస్తున్నామని, నెలాఖరుకు మరింతగా కొనుగోలు చేస్తామని చెప్పారు. సమావేశం కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రైతు మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, డిఆర్ఒ బి.చినఓబులేసు, సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మిప్రసన్న, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మున్సిపల్ పారిశుధ్య , ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు కోరారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి. మహేష్ ఆధ్వర్యంలో కమిటీ బందం నగర అసిస్టెంట్ కమిషనర్ కొండయ్యను సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబసభ్యులు ,60 సంవత్సరాలు నిండి,ఆరోగ్యం బాగలేని కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు. కోవిడ్ సమయంలో తీసుకున్న కార్మికులకు తక్కువ వేతనం చెల్లిస్తున్నారని, జీవో నెంబర్ 7 ప్రకారం రూ.15,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ కొనసాగించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. కార్మికులపై బయట వ్యక్తుల బెదిరింపులను అరికట్టాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సంఖ్య ను 1000 పెంచాలన్నారు.రాత్రి వేళ శానిటేషన్ చేసే కార్మికుల సంఖ్య పెంచాలన్నారు.వారికి ప్రత్యేక అధికారిని కేటాయించాలని, మస్టర్ పాయింట్లు వద్ద కార్మికులకు టాయిలెట్స్,కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్మికులకు సేఫ్టీ మెటీరియల్, యూనిఫాం కొబ్బరి నూనె, ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో యూని యన్ అధ్యక్ష కార్యదర్శులు జి. నరసింహ, జయమ్మ టి. విజయమ్మ,యూనియన్ నాయకులు కె.సామ్రాజ్యం, కె.మోహన్ రావు, సాల్మన్, జాలమ్మ, ఉమా ,కె వంశీ, కమల పాల్గొన్నారు



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు వినతి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్)లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలా వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వినతి పత్రాలు అందజేశారు.డిడిఆర్ సి సమావేశానికి హాజరైన మంత్రులను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంసిఎ అసోసియేషన్ రాష్ట్ర సలహాదారుడు అనుముల రామకష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్, జిల్లా సెక్రెటరీ గంట ప్రసన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు జీవన జ్యోతి, రమేష్, కామేష్, శారోన్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

మంత్రులకు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

బకాయి నిధుల విడుదల పట్ల హర్షం

ఆందోళనతో ప్రభుత్వం 6 నెలలు ఇన్సెంటివ్‌లు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నాయకులు ప్రకటించారు. మిగిలిన సమస్యలపై హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిహెచ్ఒ లు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 14 రోజుకు చేరింది.

చైర్మన్ పదవి కోసం.. వైసిపి కౌన్సిలర్ల పావులు..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చారు. 10 నెలలు మాత్రమే చైర్మన్ పదవి కాలం ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే ముందుగా ఇందుకు అంగీకరించినప్పటికీ టిడిపిలో చేరిన కౌన్సిలర్ల ఒత్తిడి మేరకు తరువాత తన అంగీకారం తెలిపారు. అయితే ప్రస్తుత కౌన్సిల్‌లో టిడిపి తరఫున గెలిచిన కౌన్సిలర్ ఒక్కరే ఉండగా ఆయన వైసిపిలో చేరి ఇటీవల తిరిగి టిడిపిలో చేరారు. అయితే అవిశ్వాసం నెగ్గేందుకు కావలసిన సంఖ్యాబలం లేకపోవడంతో చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి వర్గీయులుగా ఉన్న ఐదుగురి మద్దతును కూడా తీసుకొని చైర్మన్‌పై అవిశ్వాసానికి వెళ్లారు. అవిశ్వాసం పెట్టాక చైర్మన్ జంజనం పార్టీ నేతలు, స్థానిక ఎమ్మెల్యే కొండయ్య సమక్షంలో టిడిపిలో చేరారు. సహజంగానే ఈ సమయంలో పార్టీలో చేరారంటే పదవిని నిలుపుకోవడం కోసమే అవుతుంది. పార్టీ పెద్దల నుంచి ఈ మేరకు తగిన హామీతోనే చేరడం జరుగుతుంది. చైర్మన్ టిడిపి చేరికతో ఆందోళన చెందిన కౌన్సిలర్లు ఎమ్మెల్యేను విజయవాడ వెళ్లి కలిశారు. తమకే మద్దతు పలకాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే కొండయ్య ఎలాంటి హామీ చైర్మన్‌కు ఇవ్వలేదని ప్రకటించారు. అయితే తాను టిడిపిలో చేరినప్పటికి తనను చైర్మన్ పదవి నుంచి దింపేందుకు టిడిపిలో చేరిన కౌన్సిలర్లు ఆమంచి వర్గ కౌన్సిలర్ల మద్దతును కోరడాన్ని చైర్మన్ జంజనం తప్పు పడుతున్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశం పెట్టి.. తన పదవి కోసం కొందరు కౌన్సిలర్లు ఎమ్మెల్యే కొండయ్యను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టిడిపి అధినేత చంద్రబాబును పదేపదే దూషించిన మాజీ ఎమ్మెల్యే ఆమంచితో పొత్తు పెట్టుకోవడం సరికాదన్నారు. అయితే చైర్మన్ పదవి కోసం లోపాయికారి వ్యవహారంతో ఆమంచి వర్గీయుల మద్దతు కోరిన కౌన్సిలర్లు చైర్మన్‌ను దింపడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. ఈ క్రమంలో ఎవరి వ్యూహాల్లో వారున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి తన వర్గీయులైన కౌన్సిలర్లు, నేతలతో గత శనివారం రామాపురం బీచ్‌లో అంతరంగిక సమావేశం జరిపారు. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో దిశానిర్దేశం చేశారు. అవతలి వారు ఎవరు నగదు ఇచ్చినా తీసుకోవద్దని ఆ మొత్తం తానే ఇస్తానని స్పష్టం చేశారు. ఆదివారం టిడిపి కౌన్సిలర్లు, ఆమంచి వర్గ కౌన్సిలర్లు వాడరేవు బీచ్‌లో ఉమ్మడి సమావేశం జరిపారు. ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్న ఈ సమావేశంలో అవిశ్వాసంపై సుదీర్ఘంగా చర్చించారు. టిడిపిలో చేరిన వారిలో కొందరు కౌన్సిలర్లు చైర్మన్ జంజనంకు మద్దతు పలికేవారు కూడా ఉన్న క్రమంలో వారికి హెచ్చరికలు చేశారు. లెక్కలు తప్పితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నట్లు చెప్పారు. కాగా చైర్మన్ అభ్యర్థి ఎవరో మీలో మీరే తేల్చుకోవాలని ఎమ్మెల్యే కొండయ్య చెబుతుండగా, తమలో ఎవరు చైర్మన్ అనేది మీరే ఎంపిక చేయాలని కౌన్సిలర్లు ఎమ్మెల్యేను కోరుతున్నారు. ముందు అవిశ్వాసం నెగ్గేలా చూసుకోవాలని తరువాత చైర్మన్ ఎవరు అనేది నిర్ణయించుకుందామని అనుకున్నట్లు తెలుస్తోంది. కాగా అవిశ్వాసం నెగ్గేందుకు ఆమంచి వర్గీయులైన కౌన్సిలర్ల మద్దతు అవసరం ఉన్న క్రమంలో వారి డిమాండ్లు కూడా ఖచ్చితంగా ఉంటాయని భావిస్తున్నారు. అవిశ్వాసం నెగ్గితే చైర్మన్ ఎంపికలో రాజకీయం ఉంటుందని వారు సూచించిన వారికే పదవులు ఇవ్వాలన్న అంశం ముందుకు వస్తుందని చెబుతున్నారు. టిడిపి, ఆమంచి వర్గ కౌన్సిలర్లు వారి వ్యూహాల్లో వారు ఉండగా చైర్మన్ జంజనం శ్రీనివాసరావు తనకున్న మార్గాల్లో తాను కొనసాగేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న తహశీల్దారు, పోలీసులు

బైకును ఢీకొన్న లారీ ..

- ఓ మహిళ అక్కడికక్కడే మృతి

- చికిత్స పొందుతూ మరో యువకుడు మృతి

ప్రజాశక్తి - చీరాల

బైకును లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటన స్థానిక ఎం3 రెస్టారెంట్ వద్ద జాతీయరహదారిపై సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. వేటపాలెం మండలం చేనేతపురి కాలనీకి కారంపూడి పద్మ (50), చీరాల గాంధీనగర్‌కు చెందిన ప్రభుదాస్(19) వంట పనులు పనిచేస్తుంటారు. చిన్నగంజాంలో ఓ ఫంక్షన్‌కు వంటలు చేసి బైకు వస్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి బైకు లారీ ఢీకొంది. దీంతో పద్మ అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుదాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న చినగంజాం తహశీల్దారు ప్రభాకర్ రావు, పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రుడు ప్రభుదాస్‌ను అంబులెన్సులో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రభుదాస్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రభుదాస్ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కురిచేడు

బైకు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని పడమర వీరాయపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని వెంగాయపాలెం వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని ఆవులమంద గ్రామానికి చెందిన పల్లె డేవిడ్ (40) మృతిచెందాడు. మృతుడు బైకుపై వినుకొండ నుంచి తన గ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

పిచ్చికుక్కల స్వైర విహారం

ముగ్గురు చిన్నారులకు గాయాలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో పిచ్చికుక్కలు సోమవారం స్వైర విహారం చేశాయి. పిచ్చికుక్కల దాడిలో పాలూరి వరుణ్, కర్ణమాల శ్రేయాంశ్రం, మనోజ్ గాయపడ్డారు. అదే గ్రామానికి చెందిన వెన్నా వెంకటరెడ్డికి చెందిన గేదె దూడను కరవగా అది చనిపోయింది. మరో మేక పిల్లను కరిచింది. పిచ్చికుక్కల దాడితో ప్రజలు భయాందోళనలో ఉన్నారు.

రెండు గృహాల్లో చోరీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రబాబునాయుడు కాలనీలో సోమవారం తెల్లవారు జామున రెండు గహాల్లో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు తొలుత మహబూబీ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించారు. అనంతరం బీరువాను కూడా పగలగొట్టి అందులోని మూడు జతలు వెండి పట్టీలు, బంగారపు ఉంగరం, రూ.6 వేల నగదును అపహరించారు. అనంతరం మహబూబీ ఇంటి సమీపంలోని మరో ఇంట్లోకి ప్రవేశించి సామగ్రి మొత్తాని చిందర వందరగా పడవేశారు. ఆంట్లో విలువైన వస్తువులు దొరకలేదు. బాధితులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తుపాను బాధితులకు న్యాయం చేయాలి

కారంచేడు ఓగ్ని భాధితులకు న్యాయం చెయ్యాలని కలెక్టర్‌ను కలసిన భాధితులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

2005లో సంబవించిన ఓగ్ని తుఫాను వరదల్లో చిక్కుకున్న 50 కుటుంబాలను అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఉదయలక్ష్మి కారంచేడు ఆర్‌సిఎం చర్చి పక్కనున్న గ్రామ కంఠానికి చెందిన భూమిలో పునరావాసం కల్పించారని, గత 20ఏళ్లుగా ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన కుటుంబాల వారు అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం కొంత మంది స్థానికులు ఆ స్థలం తమదని, ఖాళీ చేయాలని పోలీసుల ద్వారా ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ జె వెంకటమురళిని గ్రీవెన్స్‌లో ఓగ్ని తుపాను భాధితులు కలిసి తమ ఇబ్బందిని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. కారంచేడుకు చెందిన స్థానికులు కొందరు ఈ గ్రామ కంఠ స్థలం తమదని, తమ పూర్వీకుల ద్వారా సంక్రమించిందని వచ్చి ఒత్తిడి చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. 20ఏళ్ల క్రితం తమకు కేటాయించిన ప్రస్తుత స్థలంలోనే పట్టాలు ఇవ్వాలని కోరారు. తాము ఎంతో శ్రమకోర్చి ఆ స్థలం బాగు చేసుకోవడాని, మెరక చేసుకునేందుకు డబ్బులు ఖర్చు పెట్టామని, అక్కడ నివాసం ఉండే క్రమంలో తమ కుటుంబాలకు చెందిన ఇద్దరు పసిపిల్లలు పాము కరిచి చనిపోయారని కరెక్టర్ వద్ద వాపోయారు. అక్కడున్న తమ నివాసాలకు ఇంటి పన్నులు వేశారని, కరెంటు మీటర్లు కూడా సమకూర్చారని తెలిపారు. ఇప్పుడు తమను ఖాళీ చేయమంటే ఎలా అని కలెక్టర్‌ని అడిగారు. గ్రామ కంఠం ప్రభుత్వానిదని, 20ఏళ్లు అక్కడ ఉంటున్న వారు ఎలా ఖాళీ చేస్తారని కలెక్టర్ ఫోన్లో తహశీల్దారు నాగరాజును ప్రశ్నించారు. తక్షణమే చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్‌తో మాట్లాడి రికార్డులు పరిశీలించి వెంటనే యానాది కాలనీవాసులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి కొండయ్య, యానాది మహానాడు నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, నక్క నాగేశ్వరరావు, యానాది కాలని నాయకులు శ్రీను, అంజయ్య, పద్మ, కోటేశ్వరమ్మ, మాధవి, అంజమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

వైద్య శాల ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో వైద్య సదుపాయాలు క్రమ క్రమంగా పెరుగుతున్నాయని, ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అందుబాటులోకి వైద్య సదుపాయాలు తీసుకురావడం మంచి పరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శ్రీనగర్ కాలువ కట్ట సమీపంలో నూతనంగా ఆర్థో స్కిన్ అండ్ ట్రామా కేర్ వైద్యశాలను ఆయన సోమవారం ప్రారంభించారు. పట్టణంలోని 5వ వార్డులో గార్లపాటి శ్రీనివాసరావు మాతృమూర్తి మహాలక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి మహాలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి రవికుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో 11వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు తోట మద్దిలేటి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. పాతదామా వారిపాలెం 19వ వార్డులు ఇక్కుర్తి కొండలరావు కుమార్తె ఇటీవల వివాహం జరగకగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సుబ్బారావును పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - పంగులూరు

తెలుగుదేశం సీనియర్ నాయకులు, రామకూరు మాజీ సర్పంచ్ మానం సుబ్బారావును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. సుబ్బారావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆయన స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి సుబ్బారావు చేసిన కృషిని ప్రశంసించారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, కర్రీ వెంకట సుబ్బారావు, ఉపసర్పంచ్ పెడవల్లి అశోక్, యువ నాయకులు జాగర్లమూడి భాను ప్రకాష్, శృంగారపు బ్రహ్మయ్య, ఓబుల్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఈఈ మస్తాన్‌రావు, ఎఇ గోరంట్ల అనిల్ కుమార్, అల్లంనేని బ్రహ్మానందస్వామి, గరిమిడి జగన్ మోహనరావు పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న ఏలూరు సాంబశివరావు

ఎమ్మెల్యే ఏలూరి పరిశీలన

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం త్రాగు నీటి చెరువును స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సోమవారం పరిశీలించారు. ఇటీవల స్వచ్ఛంద సంస్థ సహకారంతో చెరువు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతవరం, పోలూరు గ్రామాలకు మరో రూ.20లక్షలు అదనంగా ఎంఎల్‌ఎ సహకారంతో నిధులు మంజూరు పట్ల నాయకులు ఎంఎల్‌ఎకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తారక, హనుమంతరావు, వంశీ, సుబ్బారావు, మార్టూరు, పర్చూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై యుటిఎఫ్ ధర్నా

డిఈఓ కార్యాలయం సమీపంలో యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పాఠశాలల పునర్ వ్యవస్థీకరణపై తీసుకుంటున్న నిర్ణయాలు అసంబద్ధంగా ఉన్నాయని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు. 117కి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవన్నారు. ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్ గణితం ఆంగ్ల ఉపాధ్యాయులు అధికంగా మిగిలి పోతున్నారని అన్నారు. వీరిని ప్రాథమిక పాఠశాలలకు హెచ్‌ఎంలుగా నియమించడం సరికాదన్నారు. పాఠశాలల రీఆర్గనైజేషన్ వల్ల ఎదురవుతున్న సమస్యలపై విద్యాశాఖ మంత్రి, అధికారులు దృష్టిపెట్టాలని అన్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. 2023లో పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్లు ప్రభుత్వ చర్యవల్ల సర్‌ప్లస్ అవుతున్నారు. వీరు ప్రస్తుతం రెండేళ్ళ సర్వీస్ కూడా లేక, పాత స్టేషన్ పాయింట్లు వర్తించక అయోమయంలో ఉన్నారని అన్నారు. వీరికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో రోల్ 75నుండి పిఎస్‌హెచ్‌ఎం పోస్టుతో పాటు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, 120 రోల్ దాటితే 6వ ఎస్‌జిటిని, 150 తరువాత ప్రతి 30 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున ఎస్‌జిటిలను కేటాయించాలని అన్నారు. ఉన్నత పాఠశాలల్లో తెలుగు మీడియం కూడా కొనసాగించాలని అన్నారు. 300 రోల్ దాటిన ఉన్నత పాఠశాలల్లో 2వ పిడి పోస్ట్ ఇవ్వాలని అన్నారు. అన్ని క్యాడర్ల పదోన్నతి సీనియారిటీ జాబితాల్లోని తప్పులు సరిచేయాలని కోరారు. మున్సిపల్ పాఠశాలలోని పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు కల్పించాలని అన్నారు. 610జీఓలో వచ్చిన ఉపాధ్యా యులకు సర్వీస్ నష్టపోకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఒ కార్యాలయం సూపరిండెం ట్, కలెక్టర్ కార్యాలయం ఏఓ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా బాధ్యులు జి సూరిబాబు, సిద్దం పాపారావు, బండి బిక్షాలుబాబు, వెంకటేశ్వరరెడ్డి, కోటేశ్వరరావు, వినోద్ బాబు, మద్దాల సురేష్, పాలేరు సురేష్, రామాంజనేయులు, బాబూరావు, తటవర్తి సుబ్బారావు, సాదు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఐక్యంగా సమ్మెను జయప్రదం చేద్దాం

మాట్లాడుతున్న టిఎన్‌టియుసి గొట్టిపాటి ఎడ్విన్

ప్రజాశక్తి - చీరాల

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో హక్కుల సాధనకై కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని ఐఎల్‌టిడి ఫెడరేషన్, టిఎన్‌టియుసి నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు అనుబంధ ఫెడరేషన్, టిఎన్‌టియుసి సమావేశం టెక్నీషియన్ యూనియన్ కార్యాలయంలో ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు ఎం వసంతరావు అధ్యక్షతన సోమ వారం నిర్వహించారు. టిఎన్టియుసి నాయకులు గొట్టిపాటి ఎడ్విన్ మాట్లాడారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి సుధాకర్, ఫెడరేషన్ చీరాల బ్రాంచ్ అధ్యక్షుడు బోయిన పోతురాజు మాట్లాడుతూ ఐఎల్‌టిడిలో క్యాజువల్స్‌ను వర్కర్లుగా క్లాస్ బీగా చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ డిమాండ్స్ తోపాటు స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఐఎల్టిడి లోసమ్మె చేద్దామని చెప్పారు. సిఐటియు ఫెడరేషన్ నాయకులు సిహెచ్ భాస్కర్, నక్కల నాగరాజు, సిహెచ్ బాలాజీ, టిఎన్టియుసి నాయకులు ఏరిచర్ల పేతురు పాల్గొన్నారు.

పర్చూరు : కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం బి చిన్నదాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈనెల 20న జరుగు సమ్మె జయప్రదం చేయాలని కోరారు. బి చిన్నదాసు, సిఐటియు అధ్యక్షుడు కె శ్రీనివాసరావు, కార్యదర్శి పోతురాజు, ఆనందరావు, జిఎం డేవిడ్, బాబురెడ్డి, టూరి బుల్లియ, వేటూరి ఏసు, కట్ట అంకమ్మ, కోటి ఆనందరావు పాల్గొన్నారు.

కొల్లూరు : కార్మిక సంఘాల సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మనీలాల్ మాట్లాడారు. మే 20న జరిగే సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు కన్వీనర్‌గా ఎం భాగ్యం, కో కన్వీనర్‌గా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, బి సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్

వేసవి శిక్షణ ప్రారంభిస్తున్న సర్పంచి టి కృష్ణమోహన్

సృజనాత్మకతను వెలికితీసేందుకే వేసవి శిక్షణ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవానిపాలెం పరిధిలో పిల్లలకు సర్పంచ్ టి కృష్ణమోహన్, యుటిఎఫ్, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ నిర్వహిస్తున్నారు. సోమవారం నుండి వారం రోజులు పాటు జరుగుతుందని సర్పంచ్ టి కృష్ణమోహన్ తెలిపారు. సభలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు గుర్రం శాంతారావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థినీ, విద్యార్థులకు విజ్ఞానం, వినోదం, ఆటలతో కలిపి క్యాంపు నిర్వహించడం మంచి పరిణామమని అన్నారు. దేశంలో మేధావులైన గాంధీ, అంబేద్కర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని అన్నారు. సర్పంచ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించడం కోసం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రతిరోజు ప్రయోగాత్మకంగా వివిధ అంశాలను వివరిస్తూ సృజనాత్మకత బయటికి తీయడం ఆట, పాటలు, డ్రాయింగ్ నేర్పించనున్నట్లు తెలిపారు. తొలుత యుద్ధభూమిలో అమరులైన భారత సైనికులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో క్యాంపు టీచర్లు సురేష్, సుబ్రహ్మణ్యం, అంగన్‌వాడీ కార్యకర్త ఎన్ శారద, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి బి సుబ్బారావు, ఐద్వా నాయకురాలు దివ్య, వి కోటేశ్వరావు పాల్గొన్నారు.

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని గవినివారిపాలెంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహం తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంటును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న వెంటనే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరించేందుకు సులువుగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి గవినివారిపాలెం అధ్యక్షులు నక్కల వెంకటేశ్వర్లు (పండు), ఎఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ పాల్గొన్నారు.

మలేషియా ప్రభుత్వ యూనివర్సిటీతో ఎంఒయు ఒప్పందం

పేస్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ వెల్లడి

ప్రజాశక్తి- టంగుటూరు

మలేషియా ప్రభుత్వ యూనివర్సిటీతో పేస్ ఇంజినీరింగ్ కళాశాల ఎంఒయు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. కళాశాల ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మద్దిశెట్టి శ్రీధర మాట్లాడారు. పేస్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి 17 సంవత్సరాలు పూర్తి చేసుకుని 18వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. ఈ సుదూర ప్రయాణంలో క్వాలిటీ టీచింగ్, ప్లేస్మెంట్స్ తో పాటుగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు శక్తి వంచనా లేకుండా కృషి చేశామని తెలిపారు. ఈ పాటికే తమ విద్యార్థులు వివిధ దేశాలలో ఉన్నత విద్యలో, అత్యున్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. తమ విద్యార్థులకు అత్యుత్తమ విద్య, అత్యుత్తమ టెక్నాలజీ అందించేందుకు మలేషియా ప్రభుత్వ యూనివర్సిటీతో పేస్ ఇంజినీరింగ్ కళాశాల ఈనెల 5న ఎంఒయు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. మలేషియా యూనివర్సిటీ టెక్నికల్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ మసిలా బింటి కమల్ రుద్దీన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ డీన్ డాక్టర్ మహమ్మద్ ఆఫీజ్ ఫజిలీ బిన్, కోఆర్డినేటర్, సీనియర్ లెక్చరర్ డాక్టర్ వారుసియా యస్సిన్‌తో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా కోలాబరేషన్ రీసెర్చ్‌లో భాగంగా పబ్లికేషన్స్, ప్రాజెక్టులు, మల్టిబుల్ మీటింగులు, జూమ్ మీటింగ్ ల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ టెక్నాలజీని అందించే అవకాశం ఉందన్నారు. అలాగే పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులు నెలరోజుల పాటు మలేషియా ప్రభుత్వ యూనివర్సిటీలో షార్ట్ టర్మ్ ట్రైనింగ్, ప్రాజెక్టు బేస్ డ్ ట్రైనింగ్ ఉచితంగా తీసుకునే అవకాశం ఉందన్నారు. మలేషియా ప్రభుత్వ యూనివర్సిటీతో దేశంలోనే తొలిసారిగా పేస్ ఇంజినీరింగ్ కళాశాలతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకే. మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అక్కెష్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడతున్న మద్దిశెట్టి శ్రీధర్

గరుడ వాహనంపై శ్రీవేణుగోపాలుడు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పగుండూరు గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్స వాలు వైభంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నాల్గవరోజు సోమవారం మోహినీ అలంకరణలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గరుడవాహనంపై శ్రీరామన్నారాయణ అవతారంలో శ్రీవేణుగోపాలుడు భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత పూజారి దివి శ్రీధరాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మ్యాజిక్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రకాశం బాలోత్సవం, ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్‌బిజి భవనంలో నిర్వహిస్తున్న సమ్మర్ చిల్డ్రన్స్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు మ్యాజిక్‌పై ప్రముఖ మిజిషియన్ రామన్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామన్ మాట్లాడుతూ సైన్స్‌ను ఉప యోగించి కొందరు మోసగాళ్లు మాయలు, మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేస్తు న్నారని, వాటిని ఎలా గుర్తించాలో విద్యార్థు లకు వివరి ంచారు. మంత్రాలు ఒట్టి బూటకమని తెలిపారు. అనంతరం అబ్బు రపరిచే మ్యాజిక్‌లను విద్యార్థులకు నేర్పించారు. అనంతరం అబ్దుల్ మాలిక్ విద్యార్థులకు ఆటలు నేర్పారు. ఈ కార్యక్రమంలో వీరాస్వామి, వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మ్యాజిక్ నేర్పిస్తున్న రామన్

శ్రీహర్షిణి విద్యా సంస్థలు అభివృద్ధి చెందాలి

- మహిళా ఇంజినీరింగ్ కాలేజీ నెంబర్ 1 కావాలి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శ్రీ హర్షిణి విద్యా సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని, జిల్లాలో తొలి మహిళా ఇంజినీరింగ్ కళాశాల రాష్ట్రంలోనే నెంబర్ 1 స్థానంలో నిలవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు. మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడులో శ్రీ హర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గోరంట్ల రవికమార్‌ది తమ నియోజకవర్గమని, కృషి, పట్టుదలతో ఈ స్థాయికి ఎదిగారన్నారు. జిల్లాలో మొట్టమొదటి మహిళా ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించటం అభినందనీయమన్నారు. సీటు ఇవ్వాలని తాను సిఫారసు చేసే స్థాయి కళాశాల చేరుకోవాలన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఇద్దరు విద్యార్థులను దత్తత తీసుకోవాలని కోరటంతో గోరంట్ల రవికుమార్ ముందుకొచ్చి వారికి ఉచితంగా విద్యా బుద్ధులు నేర్పుతున్నారన్నారు. గత ఐదేళ్ళ కాలంలో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ ఆధ్వర్యంలో సంస్కరణల బాట పట్టిందన్నారు. మహిళా ఇంజినీరింగ్ కళాశాల మరింతగా అభివృద్ధి చెందాలని, ఇక్కడ చదివిన విద్యార్థినులు దేశ విదేశాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు చెందిన విద్యార్థినుల కోసం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందన్నారు. విద్యావేత్త, శ్రీహర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ నేతృత్వంలో ఇంజినీరింగ్ కళాశాల మరింత అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ గోరంట్ల రవికుమార్ 1995లో ఐఒఎంతో కెరీర్ ప్రారంభించి 2003లో డిగ్రీ, పీజీ కళాశాలను స్థాపించారన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో మహిళా ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభం కావటం ఆనందంగా ఉందన్నారు. కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థినుల కోసం తొలి మహిళా ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించటం సంతోష దాయకమన్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ గోరంట్ల రవికుమార్ తాను అనుకున్న పనిని సాధిస్తారని, ఎన్నో ఏళ్ళనుంచి అనుబంధం ఉందన్నారు. తాను కొండపి నియోజకవర్గం నుంచి పేద విద్యార్థులకు ఫీజులు తగ్గించాలని కోరితే ఎప్పుడు కాదనలేదన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రకాశం జిల్లా విద్యా హబ్‌గా మారుతుందని, జిల్లాలో తొలి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు కావటం సంతోషదాయకమన్నారు. అనంతరం మహిళా ఇంజినీరింగ్ కళాశాల బ్రోచర్లను మంత్రులు, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. అతిథులను గోరంట్ల రవికుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్లు డాక్టర్ హర్షిణి, జివి.హర్షిత్, మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసన్, విద్యావేత్త కృష్ణంరాజు, ఎపి కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ ఛైర్మన్ మండవ మురళీకృష్ణ, ఏడుగుండ్లపాడు సర్పంచి శిల్పా సౌందర్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల యజమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు గొట్టిపాటి, స్వామి, ఎమ్మెల్యే

బోచర్లు ఆవిష్కరిస్తున్న మంత్రులు. ఎమ్మెల్యేలు

నివాళులర్పిస్తున్న అధికారులు, గ్రామస్తులు

మురళీ నాయక్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-పొన్నలూరు

దేశ రక్షణలో భాగంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూరులో రాష్ట్రానికి చెందిన జవాన్ మురళీ నాయక్‌ను కోల్పోవడం ఎంతో బాధాకరమని పలువురు పేర్కొన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఆర్ఎస్ఎస్ పొన్నలూరు శాఖ ఆధ్వర్యంలో మురళి నాయక్ చిత్ర పటానికి ఘన నివాళులర్పించారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి అమరవీరుడైన శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ ఆత్మకి శాంతి కలగాలని సంతాపం తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో పంచాయతీ సెక్రెటరీ ఎం.నారాయణ, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కి పుష్పగుచ్చం అందజేస్తున్న డాక్టర్ సీతారామయ్య

మంత్రి స్వామిని కలిసిన సీతారామయ్య

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా నియమితులైన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని తూర్పునాయుడుపాలెంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శైలజకు పుష్పగుచ్చం అందజేస్తున్న అంజిబాబు

శైలజను కలిసిన అంజిబాబు

ప్రజాశక్తి-టంగుటూరు : రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నియమితులైన రాయపాటి శైలజను మంగళగిరిలోని ఆమె నివాస గృహంలో టంగుటూరు మండలం యం.నిడమలూరు గ్రామ టిడిపి నాయకులు బోడపాటి అంజిబాబు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.శైలజను కలిసిన వారిలో ఎస్‌సి సెల్ టంగుటూరు మండల ప్రధాన క్యాదర్శి పిడుగురాళ్ల సురేష్ బాబు ఉన్నారు.

17న మండల సమావేశం

ప్రజాశక్తి-కొండపి : కొండపి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ఎండిపిఒ రామాంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో అన్ని శాఖల పనితీరుపై సమీక్షించనున్నట్లు తెలిపారు. అభివద్ధి కార్యక్రమాలపై చర్చింనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

బొబ్బర్లంక యానాది మత్స్యకారులకు న్యాయం చేయాలి

అధికారులకు కలెక్టర్ వెంకటమురళి ఆదేశం

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రేపల్లె బొబ్బర్లంక యానాది మత్స్య కారులకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బర్లంక యానాది మత్యకార కుటుంబాలవారు తమ కుటుంబాలను వెట్టి చాకిరీ నుండి ముక్తి చేయాలని కోరుతూ అర్జీలు ఇచ్చారని అన్నారు. ఆయా కుటుంబాలకు చెందిన మైనర్లను, చిన్న పిల్లలను కూలి పనులు తీసుకువెళ్లి వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, తమకు సరైన కూలీలు, వసతులు కల్పించడం లేదని తెలియ జేశారన్నారు. రేపల్లె ఆర్‌డిఒ, పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రేపల్లె డివిజన్ పరిధిలో యానాది మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ భృతి ఇవ్వడం లేదని, అధికారులు జాబితాలో తమ పేర్లు లేవని చెబుతున్నారని, తమకు న్యాయం చేయాలని తెలియజేశారని అన్నారు. ఈ విషయంపై మత్స్యశాఖ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు వసూలు చేస్తున్న నీటి పన్ను, సేవల పన్ను వసూళ్లు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో డిజిటల్ అసిస్టెంట్లు ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును జమ చేయకుండా దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ద్వారా లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడానికి అవసరమైన కులం, ఆదాయం, పొజిషన్ సర్టిఫికెట్లను తాసిల్దారులు మంజూరు చేయాలని చెప్పారు. జిల్లాలో పి4 కార్యక్రమంలో ఉత్సాహం ఉన్న మార్గదర్శకులను ఎంపిక చేయాలని చెప్పారు. ఎంపిడిఒలు మార్గదర్శకులను ఎంపిక చేసే పక్రియను సోమవారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మార్గదర్శకుల ఎంపిక విధానంపై డివిజనల్ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ సిఇఒలు సమీక్ష చేయాలని చెప్పారు. జిల్లాలో వ్యవసాయ సీజను ముగిసినందున నూరు శాతం రైతులు నుండి నీటి పన్ను వసూలు చేయాలని ఆర్‌డిఒలను ఆదేశించారు. రైతులకు పురుగు మందులు పంపిణీ చేయడానికి అవసరమైన ఆన్లైన్ ఈ పాస్ మిషన్లను ఎరువులు, పురుగు మందుల డీలర్లకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ కలెక్టర్ అవార్డు తీసుకున్న కలెక్టర్ జె వెంకటమురళిని అధికారులు సన్మానించారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా విరాళాలు సేకరించిన రూ.24 వేలను నారాయణ బట్టు కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్‌డిఒ పి గ్లోరియా, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ లవన్న, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి, ఆర్‌టిఒ పరంధామ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా సహకార శాఖ అధికారి శ్యామ్ సన్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో పాల్గొన్న బాపట్ల ఎంఎల్ఎ వేగేశన నరేంద్ర వర్మ

అలివేలమ్మ భూమి పట్టా అందజేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

జవాను భార్యకు ఇంటి పట్టా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఇండో చైనా యుద్ధంలో గాయపడిన కేశన తాతయ్య భార్య కేశన అలివేలమ్మకు బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల రెవెన్యూ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిలో 6 సెంట్లు ఇంటి స్థల పట్టాను కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం అందజేశారు.

దివ్యాంగురాలి వద్దకు వెళ్ళి సమస్య తెలుసుకున్న ఎస్పీ

అర్జీదారుల సమస్యలు సంతృప్తికరరీతిలో పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అర్జీదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర సమస్యలపై 63 మంది అర్జీదారులు ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లాలోని అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన పోతుపాలేపు నాగ రాజ తన సమస్యను చెప్పుకోవడానికి పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాగా, అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా ఆమె వద్దకే వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరిత గతిన సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న జయప్రకాష్‌నారాయణ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

మండుతున్న ఎండలకు పాదచారులు, వాహనదారుల దాహార్తి తీర్చేందుకు తూర్పు బాపట్ల పంచాయతీలో జాతీయ రహదారిలో నందిరాజుతోట బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాత జయప్రకాష్ నారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శాఖ ఏర్పాటు చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, కందుల బాబు, జంపని సాంబయ్య, తుళ్ళూరు భవాని శంకర్, చలమయ్య, అద్దంకి శ్రీనివాసరావు, కరి మీరయ్య, అనగాని బుల్లిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాణి, సుమన్విత, ఎఎన్ఎం సునీత పాల్గొన్నారు.

ఎస్టీ వర్గీకరణ కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎస్టీ వర్గీకరణతోనే యానాదులకు న్యాయం జరుగుతుందని యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య యానాది అన్నారు. ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు న్యాయం చేయాలని కోరుతూ యానాది రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది యానాదులు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో గిరిజన తెగలలో అత్యధిక జనాభా గా యానాదులు ఉన్నారని, గిరిజన జాతులలో జనాభా పరంగా మొదటి స్థానంలో ఉన్న యానాదులు నేటికీ అన్ని విధాలా వెనుకబడి ఉన్నారని తెలిపారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనకబడి యున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వలే ఎస్టీ వర్గీకరణ కూడా చేసి యానాదులకు ఉద్యోగ, రిజర్వేషన్ పరంగా న్యాయం చేయాలని కోరారు. పేదరికంలో ఉన్న యానాదులు విద్య, ఉద్యోగ పోటీల్లో ఇతర గిరిజన తెగల వారితో పోటీ పడలేక అన్ని విధాలా నష్టపోతున్నారని అన్నారు. ఈ క్రమంలో ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలు వారికే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ జె వెంకటమురళికి వినతిపత్రం అందజేశారు. యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చేవూరు సుబ్బారావు, బాపట్ల బ్రహ్మయ్య, రావూరి రాజు, తిరివెళ్ల శ్రీను, తలపల సాంబయ్య, నంబూరు ఏడుకొండలు, తుపాకుల అనీల్, తలపల మల్లికార్జున, చెంబేటి ఉష పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న యానాదులు

శ్రీనివాసరావు, పద్మావతి వివాహ వార్షికోత్సవం

మొక్కలు నాటిన రోటరీ ప్రతినిధులు

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కోశాధికారి మలాది శ్రీనివాసరావు 48వ వివాహ వార్షికోత్సవం వేలమూరిపాడు రోడ్డులోని పంచ ముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, పద్మావతి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి అక్కడ రోటరీ క్లబ్ ఏర్పాటు చేయబోయే పార్కులో మొక్కలు నాటారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ ఫణింద్ర బాబు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, గాడేపల్లి దివాకరదత్తు, అద్దంకి లేవి ప్రసాద్, అలహరి హరిప్రసాద్, ఊటుకూరు రామకోటేశ్వరావు పాల్గొన్నారు.

తొలి సామాజిక విప్లవకారుడు బుద్ధుడు

ప్రజాశక్తి - బాపట్ల

మానవుల్లో కుల ఆధిపత్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన గౌతమ బుద్ధుడు తొలి సామాజిక విప్లవకారుడని తహశీల్దారు షేక్ సలీమా అన్నారు. బుద్ధ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవులందరూ సమానులేనని ఆయన నిర్ద్వందంగా ప్రకటించారని అన్నారు. ప్రజల భాష అయిన పాళీ భాషను ప్రచార మాధ్యమంగా ఎన్నుకున్నారని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి భావనలకు తొలిసారిగా ఆయన ప్రాణం పోశారని అన్నారు. హేతువాద దృష్టితో సమాజంలోని సంక్షోభాన్ని ఆయన పరిష్కరించారని అన్నారు. కుల అసమానతలు వ్యతిరేకించారని అన్నారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, ఇంజనీర్లు కోటేశ్వరరావు, నీలిమ, భార్గవి, శాయి శ్రీనివాస్, మణికంఠ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గౌతమ బుద్ధుడికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

వైభవంగా త్రివిక్రమ స్వామి కల్యాణం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని చెరుకూరులో వేంచేసి ఉన్న శ్రీ త్రివిక్రమ, అగస్త్యేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం కనుల విందుగా మేళతాళాలతో భాజా భజంత్రీలతో వైభవంగా నిర్వహించారు. స్వామివార్ల కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వీరికి తీర్థ ప్రసాదాలు వినియోగించారు. అనంతరం కళ్యాణమూర్తులు దివ్య రథోత్సవంపై మేళ తాళాలతో బ్రహ్మోత్సవం గావించారు. రాష్ట్రస్థాయి కళాకారులచే దేవనర్తకి, భక్త చింతామణి పూర్తి నాటకాన్ని ప్రదర్శించారు. భక్తులకు సౌకర్యం కల్పించినట్లు ఇఒ ఎం నాగయ్య తెలిపారు.

నేడు బాపట్ల రానున్న దినకర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకదినకర్ బాబు మంగళవారం జిల్లాకు వస్తున్నారని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో 19శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

నేడు వీరన్నపాలెం రానున్న మాజీ మంత్రి

ప్రజాశక్తి - పర్చూరు

మాజీ మంత్రి మేరుగ నాగార్జున ఈనెల 13న మండలంలోని వీరన్నపాలెంకు రానున్నారు. ఇటీవల గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు ఉప్పుటూరి సాంబశివరావు కుటుంబ సభ్యులను. ఇంకొల్లు మండలం దుద్దుకూరు రైతు శ్యాసంసన్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. ఆయన వెంట పర్చూరు వైసీపీ ఇంచార్జి గాదె మధుసూదనరెడ్డి, భవనం శ్రీనివాసరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఉంటారని తెలిపారు.

డిటి మస్తాన్‌రావు సస్పెన్షన్

ప్రజాశక్తి - యద్దనపూడి

డిటి మస్తాన్‌రావు

తహశీల్దారు కార్యాలయం నందు ఉప తహశీల్దారుగా పనిచేస్తున్న ఇ మస్తానరావుపై వచ్చిన అభియోగాలకు సంబంధించి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వెంకట మురళి ఉత్తర్వులు జారీ చేశారు. తహశీల్దారు, కలెక్టర్ నుండి వచ్చిన ఉత్తర్వులను తహశీల్దారు రవి కుమార్ సోమవారం డిటి మస్తానరావుకు ఇచ్చారు.

అర్జీ స్వీకరిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యలపై వస్తున్న అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆర్డీఓ ఎన్ రామలక్ష్మి ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆర్డీఓ స్వీకరించారు. నాలుగు దరఖాస్తులు నమోదయ్యాయి. అనంతరం పెండింగులో ఉన్న అర్జీలు, రెవెన్యూ, రీ సర్వే దరఖాస్తుల గురించి ఆరా తీశారు. ప్రజా సమస్యలపై వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, పెండింగ్ ఉన్న అర్జీలను కేటగిరీల వారీగా విభజించి నివేదించాలని ఆదేశించారు.

మున్సిపల్ మేనేజర్‌గా శ్రీనివాసన్

ప్రజాశక్తి - చీరాల

సిహెచ్ శ్రీనివాసన్

మున్సిపల్ నూతన మేనేజర్‌గా సిహెచ్ శ్రీనివాసన్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన మార్కాపురం మున్సిపల్ మేనేజర్‌గా పనిచేశారు. బదిలీపై చీరాల వచ్చారు. గతంలో కందుకూరు ఇన్చార్జి కమిషనర్‌గా పనిచేసిన అనుభవం ఉండగా అనంతవరం వివిధ ప్రాంతాల్లో మేనేజర్‌గా పని చేస్తూ తాజాగా మార్కాపురం నుండి చీరాల వచ్చారు. ఆయనను టీపీఓ శ్రీనివాసులు, ఇతర విభాగాల ఉద్యోగులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉద్యోగులు

విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతతో అప్రమత్తంగా ఉండి వారికి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ వెంకట మురళి అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సిబ్బందితో మాట్లాడారు. విపత్తులు జరుగుతుంటాయని, ఉద్యోగులుగా బాధ్యతతో వెంటనే స్పందించి రక్షణ, సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉద్యోగులకు ఉందని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆదుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని అన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డి సుమంత్, కార్యదర్శులు, విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డిఇ శ్రీనివాసులు

డీఈ శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు విద్యుత్ డీఈఈగా జె శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఈఈగా పనిచేసిన రమేష్ బదిలీపై వెళ్ళడంతో ప్రభుత్వం శ్రీనివాసరావును నియమించింది. ఆయన వేటపాలెం డీఈఈగా పనిచేస్తూ బదిలీపై పర్చూరు వచ్చారు. ఇతనికి పర్చూరు ఎఇ రమేష్ నాయక్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

బౌద్ధ క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బుద్ధ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని, భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాలు కోరాయి. ప్రపంచ మానవాళికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన జీవన విధానం, పంచశీలను అనుసరించడం ద్వారానే సాధ్యమని బోధించిన మహనీయుడు గౌతమ బుద్ధుని జయంతి వేడుకలను సోమవారం బౌద్ధ క్షేత్రం వద్ద ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి ఆది ఆంధ్ర నవబుద్ధిష్టు సొసైటీ కార్యదర్శి, న్యాయవాది దోవా రమేష్ రాంజీ అధ్యక్షత వహించారు. బోధి కంచర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో భట్టిప్రోలు బౌద్ధ స్తూపం అతి పురాతనమైన దని, విశిష్టతను కలిగి ఆంధ్ర రాష్ట్రంలోని అమరావతి, నాగార్జునసాగర్ బౌద్ధ స్తూపాలకన్నా ముందే భట్టిప్రోలు స్తూపం నిర్మితమైందని అన్నారు. గుంటి సురేష్ కుమార్, సర్పంచి ధారా కిరణ్మయి మాట్లాడుతూ బౌద్ధ

వేడుకలు నిర్వహిస్తున్న సర్పంచ్ రవికరణ్మయి

మార్గం అనుసరణీయమని అన్నారు. బుద్ధిష్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు దారం సాంబశివరావు, ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు బసవకోటేశ్వరరావు, యానాది మహానాడు రాష్ట్ర కన్వీనర్ కూరేటి మాణికరావు, బర్రె కోటయ్య, బడుగు గోపి, దర్శి భాస్కరరావు, జడ రవీంద్రబాబు, జాలాది మోజెస్, కొనకాల ప్రసాద్, దాసరి వెంకటేశ్వరరావు, తురిమెళ్ళ శ్రీధర్, పోతర్లంక శివ, వెంకటేశ్వరరావు, నేరుసు వెంకటరావు, నాయుడు, కర్ర బాబురావు, దోనెపాటి శాలిని, కనపర్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో తగ్గనున్న పెట్టుబడి

ప్రజాశక్తి - ఇంకొల్లు

రైతులు పకృతి వ్యవసాయం చేసి పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని లాభాలు పొందాలని పర్చూరు ఎడిఎ రామ్మోహనరావు అన్నారు. మండలంలోని ఇడుపుల పాడు పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత, నవ ధాన్యాలు సాగు గురించి రైతులుకు అవగాహన కల్పించారు. ఎఒ పి వేణుగోపాల్ ఆధ్వర్యలో సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం వలన లాభాలు, రసాయన వ్యవసాయం వలన కలిగే అనర్ధలు వివరించారు. రైతులందరు తమ వ్యవసాయ భూమి అంతటిని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు పండించాలని తెలిపారు. ఈ పద్దతిలో పండిన ఆహారం తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రైతులు ప్రధాన పంటైన తర్వాత భూమిని ఖాళీగా ఉంచకుండా 365 రోజులు పలు రకాల పంటలు వేయాలని తెలిపారు. దీని వలన భూ సారం పెరుగుతుందని తెలిపారు. భూమి గుల్లభారు తుందని అన్నారు. రైతుకు అదనపు ఆదాయం వస్తుం దని తెలిపారు. అడిషనల్ డిపిఎం మోహన్, ఎఒ వేణు గోపాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసా యం చేస్తున్న రైతులు, వ్యవసాయ అధికారులు ఎపి సిఎన్‌ఎఫ్, వెలుగు సిబ్బంది సన్మానించారు. సిహెచ్

ఇంకొల్లు ఇడుపులపాడులో మాట్లాడుతున్న ఎడిఎ

సుబ్బారావు, బి జక్రయ్య, కె సులోచన, సిహెచ్ . శ్రీకాంత్, కె రాంబాబు, టి అంజయ్య, ఎ శ్రీనివాసరా వులను సన్మానం చేశారు. ఎన్‌ఎఫ్ఎ మార్కెటింగ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు మార్కెటింగ్ సర్టిఫికెషన్ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పిఎండిఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోన్) నవధాన్యాల గురించి తెలిపారు. నాన్ ఎపిసిఎన్‌ఫ్ గ్రామాల్లో కూడా పంచాయతికి 30 మంది రైతులతో పీఎండీఎస్ చేయించాలని తెలిపారు. సమావేశంకు ఆదర్శ రైతులు, పంచాయతీ ప్రెసిడెంట్, బండారు సుమతి, బాపయ్య, ఎమ్టి వెంకటేశ్వర్లు, ఎల్2 వెంకటస్వామి, ఐసిఆర్పిలు, వెలుగు సిబ్బంది, విఎఎలు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుతో కౌలు రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

కౌలు రైతులు అందరూ కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని, తద్వారా ప్రభుత్వ పథకాలు పొందవచ్చని డిఆర్సి ఎడిఎ అక్తర్ హుస్సేన్ తెలిపారు. చెరుకుపల్లి1, ఆరుంబాక గ్రామాల పరిధిలో కౌలు రైతులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఎఒ టి బాలాజీ గంగాధర్, ఎఇఒ పాల్గొన్నారు.

మేదరమెట్ల : మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో కౌలు రైతు రుణ అర్హత కార్డులను ఇచ్చేందుకు ఈనెల 13 నుండి 21 వరకు గ్రామ సభలు నిర్వహించ నున్నట్లు తహాశీల్దారు జివి సుబ్బారెడ్డి తెలిపారు.

మాట్లాడుతున్న ఎడిఎ అక్తర్ హుస్సేన్

మండలంలో 2650 కార్డులు పంపిణీ చేసే కార్యక్రమం ఈరోజు నుండే మొదలవుతుందని తెలిపారు. సంబంధిత విఆర్‌ఓను కలవాలని సూచించారు.

టిడిపి నాయకుడు 'తానికొండ' మృతి

ప్రజాశక్తి - బాపట్ల

తానికొండ దయా బాబు

తెలుగుదేశం సీనియర్ నాయకుడు తానికొండ దయా బాబు (60) సోమవారం రాత్రి హఠాన్మరణం చెందారు. తెలుగుదేశం కార్యా లయం నుండి ఇంటికి వెళ్లేందుకు కార్యాలయం నుండి బయటకు నడిచి వస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే కార్యకర్తలు ఏరియా వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పలువురు నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

కూలర్ బహుకరిస్తున్న దాత శేషిరెడ్డి

దాతల సాయం

ప్రజాశక్తి - యద్దనపూడి

తనుబొద్దివారిపాలెం సచివాలయా నికి త్రాగు నీటి కూలర్‌ను శేషిరెడ్డి సోమవారం బహుకరించారు. జాగర్లమూడికి చెందిన వాసుదేవ రావు తహాశీల్దారు కార్యాలయానికి హెచ్‌పి కంప్యూ టర్ బహుకరిం చారు. డిప్యూటీ ఎంపిడిఒ పిటివి కృష్ణ, విష్ణు, విఆర్‌ఒ వలేరు రవి, విఆర్‌ఎ కరీముల్లా పాల్గొన్నారు.

కేకుకట్ చేస్తున్న డాక్టర్లు, నర్సులు

ఘనంగా నర్సుల దినోత్సవం

ప్రజాశక్తి - రేపల్లె

సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. రోగులపట్ల అంకిత భావం, సేవా తపనతో పని చేస్తున్నారని, రోగుల ప్రాణాలు కాపా డడంలో నర్సులే కీలకంగా వ్యవహరిస్తున్నారని డాక్టర్లు అభినందించారు. సూపర్డెంట్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ జీవన్, డాక్టర్ రత్నరాజు, డాక్టర్ ఆరతి భూషణ్, డాక్టర్ శివన్నారాయణ, డాక్టర్ చైతన్యతేజ పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న అన్నం సతీష్ ప్రభాకర్

సతీష్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల భావనారాయణ స్వామి 1432వ నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. నూతనంగా తయారు చేసిన రథంతో నిర్వహిస్తున్న రథోత్సవానికి వేలాది మంది అన్నదానంలో పాల్గొన్నారు. గత 17ఏళ్ళుగా ఈ అన్నదానం నిర్వహిస్తున్నట్లు అన్నం సతీష్ ప్రభాకర్ పేర్కొన్నారు. దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన అన్నసంత ర్పణను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌తో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. బంగారు బాబు, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, గురుస్వామి కోటికం సుబ్బారావు, బాబూ నాగేంద్ర, నెమలికంటి హనుమంతరావు పాల్గొన్నారు.

అద్దంకి : శ్రీ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ధ్వజస్తంభం ఊరేగింపు నేడు మంగళవారం పట్టణంలోని శ్రీ పొన్నపల్లిమల్లికార్జునరావు షాపు దగ్గర నుండి బయలుదేరి నంబూరివారిపాలెం మీదగా సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వరకు జరుగుతుందని పొన్నపల్లి మల్లికార్జునరావు, అంగలకుర్తి సుబ్బారావు, ఏజెన్ల ఆంజనేయులు, వేలూరి వీర బ్రహ్మాచారి, ఆళ్లగడ్డ వీర సుందరాచారి తెలిపారు.

బదిలీ అవుతున్న పి సునీత, కె వాణిని సన్మానిస్తున్న సిబ్బంది

ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - కొల్లూరు

డిప్యూటి ఎంపిడిఒగా పనిచేసిన పి సునీత ఎంపిడిఒగా పదోన్నతిపై ప్రకాశం జిల్లా ముండ్లమూరుకు బదిలీ అవ్వగా, సూపరింటిండెంట్‌గా పనిచేసిన కె వాణి ఎంపిడిఒగా పదోన్నతిపై ప్రకాశం జిల్లా సిఎస్‌పురంకు వెళుతున్న సందర్భంగా ఎంపిడిఒ ఎన్ నరసింహారావు, కార్యాలయం సిబ్బంది, కార్యదర్శులు సోమవారం సన్మానించారు.

పేకాట జూదరులు అరెస్ట్

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని రాధాకృష్ణ లాడ్జి, పేటేరు గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.36230 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఎ మల్లికార్జునరావు, ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

జిల్లా అభివృద్ధికి కలిసి పనిచేయాలి

తాలూకా సిఐగా విజయకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు తాలూకా సిఐగా విజయ కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పల్నాడులో పని చేస్తూ.. బదిలీపై ఇక్కడికి వచ్చారు. విజయకృష్ణ గతంలో ఒంగోలులో సిసి ఎస్ సిఐగా బాధ్యతలు నిర్వర్తిం చారు. ఈ సందర్భంగా సిఐ విజయకృష్ణకు ఎస్ఐ సందీప్, రైటర్ శివ, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన సిఐ విజయకృష్ణ



తహాశీల్దార్ మధుసూదన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిటి

ఒంగోలు తహాశీల్దార్‌గా మధుసూదన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు అర్బన్ తహాశీల్దార్‌గా పి.మధుసూదన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తపట్నం తహాశీల్దార్‌గా పనిచేస్తున్న ఈయన బదిలీపై ఒంగోలుకు వచ్చారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొత్తపట్నం తహాశీల్దార్‌గా పిన్నిక మధుసూదనరావు ఎఫ్ఏసి (పూర్తి అదనపు బాధ్యతలు) నిర్వహించనున్నారు. ఒంగోలు తహాశీల్దార్‌గా పనిచేసిన ఎన్.వాసు బదిలీపై వెలిగండ్లకు వెళ్లారు. ఒంగోలు తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్‌కు డిటి అశోక్, ఆర్ఐ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ గ్రీవెన్స్‌కు 50 ఫిర్యాదులు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 ఫిర్యాదులను పోలీసు అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో మహిళా పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, డీటీసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై రజియా సుల్తాన్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న సిఐ పాండురంగారావు

డిఆర్‌సిలో రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డిబివి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. ప్రకాశం భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తి చేసేలా కషి చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల తాగునీటి అవసరాల పై ప్రత్యేక దష్టి సారించడంతో పాటు జిల్లా లో ఫారం పాండ్స్ నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. మూగ జీవాలకు కుడా తాగునీటిని అందించే లక్ష్యంతో ఉపాధి హామీ కింద పశువుల నీటి తోట్టెల నిర్మాణాలను జిల్లాలో చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

ఉపాధి పనులు ముమ్మరం: కలెక్టర్

జిల్లాలో పంచ ప్రాధ్యానతలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఉపాధి పనులు పటిష్టంగా అమలు చేయండి

జిల్లాలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు చేప ట్టడంతో పాటు ఉపాధి హామీ పనులు క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు. పట్టణ నగర ప్రాం తాలల్లో ఖాళీగా ఉన్న స్థలాలను అభివద్ధి చేయటానికి నేష నల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ పరిశీలన చేయిస్తున్నట్లు తెలిపారు.

కొండపి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో నీటి వనరులు లేని నియో జకవర్గం కొండపి అని, ఈ నియోజక వర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ కోరారు. రక్షిత మంచి నీటి పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని, పాకల బీచ్‌ను అభివద్ధి చేయాలన్నారు. శింగరాయకొండ, టంగుటూరు, సూరారెడ్డిపాలెం వద్ద ఆర్ఒబి నిర్మాణాలకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న మంత్రులు, కలెక్టర్

ఉప్పు నీటిగా మారుతున్న మంచినీటి వనరులు

బింగినిపల్లి చెరువు పరిధిలో ఆక్వా సాగు ఎక్కువగా జరుగుతుండటంతో మంచినీటి వనరులు ఉప్పు నీటిగా మారుతున్నాయని రాష్ట్ర పర్యాటకాభివద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ తెలిపారు. ఈ విషయమై అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని ఇన్‌చార్జి మంత్రి దష్టికి తీసుకువచ్చారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

ఈ సంవత్సరం అన్ని పంటల్లో గిట్టు బాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కోరారు.

అమృత్ పనులు త్వరగా పూర్తి చేయాలి

ఒంగోలు నగర ప్రజలకు సురక్షిత తాగు నీటి సరఫరాతో పాటు అమత్ పథకంలో చేపట్టిన పనులు సత్వరం పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం హయాంలో 23,636 మందికి ఇంటి పట్టాలు ఇచ్చారని, అందులో సుమారు 13 వేల మంది లబ్దిదారులను అనర్హులుగా అధికారులు గుర్తించారన్నారు. అనర్హులను తొలగించి అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలన్నార.

కరువు మండలాలుగా ప్రకటించాలి

గిద్దలూరు నియోజక వర్గంలోని 6 మండలాలలో 3 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, మిగిలిన 3 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఇన్‌చార్జి మంత్రిని కోరారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో ఆర్ఎస్ఆర్ కంటే వెబ్ ల్యాండ్‌లో తక్కువ భూమి నమోదు అయిందన్నారు. కొమరోలు మండలంలో ఆర్ఆర్ ప్యాకేజిలో అర్హత లేకుండానే కొంతమంది అక్రమంగా 7 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని, విచారణ చేపట్టాలని కోరారు.

బోర్ల మరమ్మతులకు నిధులు

పశ్చిమ ప్రకాశంలోని చాలా గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని చోట్ల బోర్లు మరమ్మతులకు కాగా.. మరికొన్ని చోట్ల పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని, వీటికి తక్షణం మరమ్మతులు చేపట్టాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. గతంలో ప్రజల తాగునీటి అవసరాలకు నీటిని రవాణా చేసిన వారికి బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి మంత్రిని కోరారు.

రక్షిత మంచినీటి పథకం పనిచేసేలా చర్యలు

నాగులుప్పలపాడు రక్షిత మంచినీటి పథకం గత 10 రోజుల నుండి పని చేయడం లేదని, సత్వరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ ఇన్‌ఛార్జి మంత్రిని కోరారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

నియోజకవర్గ పరిధిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఇన్‌ఛార్జి మంత్రిని కోరారు. అమత్ పథకంలో చేపట్టిన పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

ముమ్మరంగా ఉపాధి పనులు

కనిగిరి మున్సిపాలిటి పరిధిలో మూడు గ్రామాలు విలీనమయ్యాయని, ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేపట్టాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కోరారు. నియోజకవర్గ పరిధిలోని రక్షిత మంచి నీటి పథకాలకు సంబంధిన మోటార్లు తరచూ మరమ్మతులకు గురికావడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, వాటి స్థానంలో కొత్త మోటార్లు ఏర్పాటు చేయాలని కోరారు.

నీటి రవాణా బిల్లులు చెల్లించాలి

గతంలో ప్రజల తాగునీటి అవసరాలకు నీటిని రవాణా చేశారని, వాటి బిల్లులు చెల్లించేలా చూడాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. నియోజక వర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో సర్పంచుల తీర్మానాలు లేకుండా ఉపాధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

దేవాలయాలలో నిత్యాన్నదానం అమలు

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఒంగోలులో దేవాదాయ ఏసి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని దేవాలయాలలో ప్రాధాన్యతా క్రమంలో నిత్యాన్నదానాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద రూ.1.13 కోట్లతో నిర్మించిన దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా లతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రతి జిల్లాలోనూ దేవాదాయ శాఖకు సొంత కార్యాలయం ఉండాలన్నది ప్రభుత్వ నిర్ణయమన్నారు. ఈ మధ్య లోనే నెల్లూరులో ఒక కార్యాలయం ప్రారంభించామని, త్వరలో తిరుపతి జిల్లాలో రీజనల్ జాయింట్ కమిషనర్ కార్యాలయం, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేవాదాయ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైందని, ఆలయాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, జెసి ఆర్ గోపాలకృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏసి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలని పర్చూరు మండలం చెరుకూరు గ్రామ రైతులు, రైతు, కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ జె.వెంకటమురళిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి, కౌలురైతుల సంఘం జిల్లా నాయకులు సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పొగాకు కంపెనీలను రైతుల నుంచి బర్లీ కొనుగోలు చేయాలని చెప్పినా ఆచరణలో అమలు కాలేదన్నారు. కంపెనీలు వ్యవహరిస్తున్న తీరు రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వుందన్నారు. ప్రభుత్వం కంపెనీలపై ఒత్తిడి తెచ్చి బర్లీ పొగాకు కొనుగోలు చేయించాలని, నేరుగా మార్క్ ఫెడ్ లాంటి సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. మరలా వ్యవసాయ సీజన్ వస్తున్నా పొగాకు అమ్మకాలు జరగక పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రైతుల వద్ద వేల క్వింటాళ్ళ బర్లీ నిల్వలు అలానే ఉండిపోయాయన్నారు. పొగాకు రైతులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పూనుకొంటున్న పరిస్థితులు జిల్లాలో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. రైతుల సమస్యను సావధానంగా విన్న కలెక్టర్ మాట్లాడుతూ సమస్య తీవ్రత చీఫ్ సెక్రటరీ దష్టికి తీసుకెళతామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, పొగాకు రైతులు సాదిక్, శివయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్య వివరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య